ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 28 జూన్, 2025 | పేజీలు :08


## డివికె పోరాట స్ఫూర్తికి నివాళి




# పుస్తకాల పేరుతో లక్షల్లో వ్యాపారం

**ఎఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ:** నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు విద్య హక్కు చట్టం 2009నీ తుంగలో తొక్కుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాల మీద పాఠశాలల పేర్లు ముద్రించి యూనిఫామ్స్ అమ్ముతూ సరస్వతి నిలయాలలో వంటి పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చి డబ్బులు దండుకుని ప్రయత్నం చేస్తున్నారు వెంటనే మీరు అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలల మీద మరియు బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్న పాఠశాలలను గుర్తించి వాటిని మూసివేయాలి.




- అధిక ఫీజులు అడ్డగోలు దోపిడీ
- విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం
- ధనార్జనే ధ్యేయంగా పాఠ్యపుస్తకాల విక్రయాల దందా
- బిల్లులు లేవు రసీదులు ఇవ్వరు
- విద్యాశాఖ అధికారుల కనుసన్నల్లోనే పార్టీ పుస్తకాల విక్రయాల దందా
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడని కమర్షియల్ టాక్స్ అధికారులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులతో అడ్డగోలు దోపిడీ చేస్తూ ఇది చాలదు అన్నట్లుగా ధనార్జనే ధ్యేయంగా పాఠ్యపుస్తకాల పేరుతో లక్షల్లో వ్యాపారం చేస్తున్నారు. ఒక్కో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో వేలాది మంది విద్యార్థుల నుండి తరగతుల వారీగా ఒక్కో తరగతికి ఇంతని రేటు నిర్ణయించి అందిన కాడికి దోచుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఇంత పెద్ద ఎత్తున దందా నడుస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టదు అన్నట్లుగా చోద్యం చూస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. పేన్ను పెన్సిల్ నుండి మొదలుకొని పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్కులు,స్టేషనరీ మొదలగునవి బిల్లులు లేకుండ రశీదు ఇవ్వకుండా విక్రయాలు జరుపుతున్న కమర్షియల్ టాక్స్ అధికారులు కన్నెత్తి చూడక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. పుస్తకాల విక్రయాలకై ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు వారి పాఠశాలల సమీపంలోని ఇండ్లను అద్దెకు తీసుకొన్న చిన్న గదుల ముందు విద్యార్థుల తల్లిదండ్రులు రేషన్ షాపులకు

తరువాయి 2లో

## జిల్లా అధికారులకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు అందజేత



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జులై 9 న కేంద్ర,రాష్ట్ర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీస్ లను జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీ, పౌరసరఫరాల శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను,4 కోడ్ లుగా విభజించి కార్మికులను,ప్రజలను మోసం చేసే కుట్రలు చేస్తోందని,ఇప్పటికే కార్మిక చట్టాలు, కార్మికులకు పూర్తి స్థాయిలో ఉపయోగ పడట్లేదని,ఇప్పుడు కార్పోరేట్ శక్తులకు, ఎఫ్ డిఐ లకు అనుకూలంగా చట్టాలను మార్చి 8 గంటల పని విధానం,సమ్మె చేసే హక్కు,కనీస వేతనాల హక్కు లాంటివి,భవన నిర్మాణ రంగంలో లేబర్ కార్డ్ వ్యవస్థను ప్రయివేటు పరం చేసే కుట్ర,సహజ సంపదల దోపిడీకి కార్పొరేట్ లకు ధారాదత్తం చేసే విధానాలకు నిరసనగా,క్యాసువల్, కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్, టెంపర్వరి అని ఉద్యోగులను,కార్మికులను దోపిడీ చేసేతరువాయి 2లో

## ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు

### పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కార్పొరేట్ హాస్పిటల్‌కు సమానంగా ఎం.సి.హెచ్ ఆసుపత్రి లో మౌలిక వసతులు కల్పించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న స్త్రీల వైద్యం ఓపి, ల్యాబ్, క్యాంటీన్ లను కలెక్టర్ పరిశీలించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రి ల్యాబ్ వద్ద రద్దీ అధికంగా ఉన్నందున, దీనిని తగ్గించేందుకు శాంపిల్ కలెక్షన్ సెంటర్ లను పెంచాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రికీ అవసరమైన 3 సీటర్(పేషెంట్లు కూర్చునే కుర్చీలు), కర్టెన్స్,ఇతర సామాగ్రి ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని, ఆసుపత్రి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని అన్నారు.ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని, అవసరం ఉన్న చోట ఏసీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, లోపల ఇండోర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆస్పత్రి ప్రాంగణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి లోని జెండా చౌరస్తా వద్ద గల (ఎం.ఆర్సి) మండల రిసోర్స్ సెంటర్& ఎంఈఓ కార్యాలయంను పరిశీలించి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులుతదితరులు పాల్గొన్నారు.






## ప్రారంభానికి నోచుకోని రెంకోని వాగు బ్రిడ్జిలు

### బ్రిడ్జి పనులు పూర్తయినా పట్టించుకోని అధికారులు, పాలకులు

### వర్షాలు వస్తే తాత్కాలిక రోడ్డులపై ప్రయాణం సాగదని ప్రజల ఆవేదన

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండల శివారులో గల రెంకొని వాగు పైన రెండు బ్రిడ్జి స్లాబ్ పనులు పూర్తయిన,చిన్న చిన్న పనులు పూర్తి చేయకుండా ప్రారంభానికి నోచుకోవడం లేదు.తద్వారా ఖానాపూర్ నుండి మంచిర్యాల వెళ్లే వాహనదారులు,ఆదే విధంగా దిల్వార్పూర్ నుండి బెల్లాల్ వైపు వెళ్ళే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ దారి వెంబడి నిత్యం మంచిర్యాల జిల్లాకు నిర్మల్ జిల్లాకు చాలా వాహనాలు రాకపోకలు సాగిస్తాయి.మండలంలోని గాంధీనగర్ నుండి తర్లపాడు వైపు అంబేద్కర్ నగర్ నుండి దిల్వార్పూర్ వైపు ఇలా రెండు వైపులా బ్రిడ్జి నిర్మాణా పనులు పూర్తయిన ఇంకా ప్రయాణ రాకపోకలు ప్రారంభం కావడం లేదేంటని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.పక్కనే తాత్కాలిక రోడ్డులు వేసిన రాబోవు వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని,ఎందుకంటే గత వర్షాకాలంలో తాత్కాలిక మట్టి రోడ్డు వేస్తే వర్షం నీటికి రోడ్డు తెగిపోయి చాలా రోజులు మండల కేంద్రానికి రాకపోకలకు దూరమైయ్యామని,గతంలో దిల్వార్పూర్ వైపు ఉన్న గ్రామాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు మండల కేంద్ర ఆస్పత్రికి తీసుకురావడానికి మంచిర్యాల్ హైవే పైన కొమురాం బీమ్ చౌరస్తా నుండి తీసుకురావడం వలన చాలా ఆలస్యమయ్యేదని,అలా రావడం వలన ప్రమాద బారిన పడిన బాధితుల తరువాయి 2లో

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

## పార్లమెంట్ కో కన్వీనర్ చక్రధర్ రెడ్డి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్ల బండిల తీసుకుపోతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బిఆర్ ఎస్ నాయకులు విమర్శించడం అన్యాయమని కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కణమేని చక్రధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకుల తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అవినీతితో కూరుకుపోతున్న బిఆర్ఎస్ ఏమి మాట్లాడాలో అర్థం కాక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఎద్దేవ చేశారు. స్కామ్‌ల గురించి ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై అవినీతి ఆరోపణలు చేసే ముందు నీపై ఎలాంటి అవినీతి ఆరోపణలు ఉన్నాయో ఆలోచనలు చేసి మాట్లాడాలన్నారు. ధైర్యం ఉంటే విచారణకు ఆదేశించాలన్నారు. అవినీతిని నిరూపించి మాట్లాడాలని హెచ్చరించారు. మీ నాయకులపైనే అవినీతి ఆరోపణలు ఉన్నాయని విమర్శించారు. మీ పార్టీలో ఉన్న నాయకుల ఫోన్లనే టాప్ చేసిన చరిత్ర మీ నాయకులదన్నారు. భారతదేశంలోనే మీ అంత అవినీతి ఎవరు చేయలేదని, కాళేశ్వరం ఏటీఎంల వాడుకున్నారని మోడీ చెప్పారన్నారని, అయినా సిగ్గు లేకుండా బిజెపితో దోస్తీ చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. మీరు చేసిన అవినీతిని ప్రజలు గమనించి మిమ్మల్ని ఇంటికి పంపించారన్నారు. సకాలంలో రైతు భరోసాని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందన్నారు. టిఆర్ఎస్ నాయకులు స్వలాభం కోసం ఎన్నో కుంభకోణాలు చేశారని ఆరోపించారు. ఎన్నో అవినీతులు స్కాములు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పై అవినీతి ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు.మీరు ఎన్ని ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుంబి మోగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రెడ్డి, కిషన్ రావు మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్, నాయకులు అన్నల్దాస్ భాను, ఎడ్ల తిరుపతి, అంజిరెడ్డి ,ఆకుల పరుశురాం ,విట్టల్ రెడ్డి శ్రీనివాస్,సూర్య, ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని మంథని కాలేజ్ గ్రౌండ్‌కు తరలించాలి

## ప్రజా సంఘాల నాయకుల డిమాండ్





**ప్రజాపక్షం/ముత్తారం/ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథనిలోని ప్రజలకు అందుబాటులో లేని చీకటిలో ఉన్న గ్రంధాలయాన్ని వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ సంఘాలు సందర్శించి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంథనిలో ఉన్న గ్రంథాలయం మూల గట్టున శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతున్నదని మంచినీటి సమస్య , మూత్రశాలలు, మరుగుదొడ్లు, లేక పాఠకులకు తీవ్రంగా ఇబ్బందులను ఎదురుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు చదువుకోవడానికి పాఠ్య పుస్తకాలు గానీ మెటీరియల్ గాని గ్రంధాలయంలో లేకపోవడం శోచనీయమని అన్నారు. శాశ్వత అసిస్టెంట్ లైబ్రరీ యన్ లేకపోవడంతో ఇంచార్జ్ నీ నియమించడంతో వారానికి రెండు రోజులు వచ్చి వెళుతుండడంతో పర్యవేక్షణ లోపిస్తుంది అన్నారు. కార్యాలయం లోపల పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడం వలన పాములు ,విషపురుగులు, క్రిమి కీటకాలు ప్రమాదం పొంచి ఉన్నదని అన్నారు. మంథనీని విజ్ఞాన కేంద్రాలుగా మార్చాలంటే మొదట ప్రజలకు జ్ఞానాన్ని అందించే గ్రంధాలయాల ముఖచిత్రాన్ని మార్చాలని డిమాండ్ చేశారు.గ్రంధాలయాల చైర్మన్ లను నియమిస్తారు కానీ ఖాళీ పోస్టులు మాత్రం భర్తీ చేయరా...? అని ప్రశ్నించారు. నిరుపేద విద్యార్థులు పోటీ పరీక్షల కొరకు మెటీరియల్ కొనుక్కునే ఆర్థిక స్తోమత లేదని గ్రంథాలయంలో అన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు మెటీరియల్ అందుబాటులో ఉంచాలని కోరారు. మంథని మునిసిపాలిటీగా విస్తరించడం వల్ల ఇక్కడ గ్రంథాలయం కొనసాగించడం ఏ కోశానా అనువుకాదని అన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడున్న గ్రంధాలయాన్ని మంథని కాలేజ్ గ్రౌండ్ లోకి మార్చాలని కోరారు. కాలేజీకి గ్రౌండ్ కు వచ్చేటువంటి వాకర్స్,సీనియర్ సిటిజనుకు, విద్యార్థులు,నిరుద్యోగులు,యువకులు, ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజానికనికి ఇక్కడ గ్రంధాలయం ఎర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉంటదని అన్నారు. ఖాళీగా ఉన్న అసిస్టెంట్ లైబ్రేరియన్ పోస్టును భర్తీ చేసి చీకటి మయంలో కొనసాగుతున్న గ్రంధాలయాన్ని కాలేజీ గ్రౌండ్ లోకి మార్చి వెలుగు లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ , వ్యకాస జిల్లా నాయకులు బావు రవి, విరుగురాల ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల పేరుతో లక్షల్లో వ్యాపారం

(మొదటి పేజీ తరువాయి)

జనాలు క్యూ లైన్ లో వేచి ఉన్నట్టుగా పుస్తకాల కోసం లైన్లో గంటల తరబడి వేచి ఉండి మరి కొనుగోలు చేస్తున్న అధికారులకు మాత్రం ఇవేమీ కనబడడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు పాఠ్యపుస్తకాలు మావి నోట్ బుక్కులు మీవి అంటూ ఆశ చూపుతూ బినామీలతో బుక్ స్టోర్, క్లాత్ స్టోర్లలో కమిషన్ విక్రయాలు జరుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పునః ప్రారంభానికి ముందే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు,దుస్తులు మరే ఇతర విక్రయాలు జరపవద్దని హెచ్చరించిన, పలు విద్యార్థి సంఘాలు సైతం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాల విక్రయాలు జరుపవద్దని ఆందోళనలు చేపట్టి ఎక్కడికి అక్కడ అడ్డుకట్ట వేస్తూ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇవేమీ తమకు పట్టవన్నట్లు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యజమాన్యాలు బినామీలను ఏర్పాటు చేసుకొని పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు.

**పాఠ్యపుస్తకాలు మావి - నోట్ బుక్కులు మీవి :**జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రముఖ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు తమ పాఠ్యపుస్తకాల విక్రయ దందాను బినామీలను ఏర్పాటు చేసుకొని పట్టణంలోని బుక్ స్టోర్స్, క్లాత్ స్టోర్ యజమానులతో కమిషన్ ఒప్పందం ఏర్పాటు చేసుకొని పాఠ్య పుస్తకాలు మావి నోట్ బుక్కులు మీవి మా స్కూల్ పాఠ్యపుస్తకాలను మేము చెప్పిన రేటుకు విక్రయించి నోట్ బుక్ లను మీరే అమ్ముకోండని కమిషన్ ఆఫర్లను ఇస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రముఖ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలైన ట్రినిటీ యజమాన్యం వారి పాఠశాలకు సమీపంలోనే గదిని అద్దెకు తీసుకొని పాఠ్య పుస్తకాలు విక్రయిస్తుండగా, పల్లవి మోడల్ స్కూల్ యజమాన్యం పట్టణ కేంద్రంలోని ఓ ప్రముఖ ఫంక్షన్ హాల్ ఎదురుగా గదిని అద్దెకి తీసుకొని పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారు. స్మార్ట్ కిడ్స్, క్రిసెంట్, మొదలగు కొన్ని ప్రముఖ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్ లోని బుక్ సెల్లర్స్ షాపులలో తమ పాఠశాలల పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ఈ దోపిడీ ఏంటని నిలదీసిన విద్యార్థుల తల్లిదండ్రులకు తాము చెప్పిన దుకాణాలు షాప్ లలోనే పుస్తకాలు యూనిఫామ్‌లు కొనుగోలు చేయాలని, వేరే ఏ ఇతర దుకాణాల లో షాపులలో కొనుగోలు చేస్తే ఆ పుస్తకాలు చెల్లుబాటు కావని పాఠశాలల యజమాన్యాలు భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నా రు. స్కూల్ ఫీజుల కంటే పాఠ్యపుస్తకాలు,యూనిఫాంల ఖర్చు అధికమవుతున్నదని, మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు ఇప్పటికే అధిక ఫీజులతో అతలాకుతలమైపోతున్న పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠ్య పుస్తకాలు, యూని ఫాం, తదితరాల ఖర్చులు మోయలేని భారంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల యజమాన్యాలు ఇంత పెద్ద ఎత్తున పాఠ్య పుస్తకాల విక్రయ దందాను నిర్వహిస్తుంటే అడ్డుకట్ట వేయాల్సిన విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యజమాన్యాల నుండి విద్యాశాఖ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్టడం వలన అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఆయాపాఠశాలల్లో జరిగే పాఠ్యపుస్తకాల విక్రయాల దందాను విద్యార్థి సంఘాల నాయకులు ఎప్పటికప్పుడు అడ్డుకుంటూ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన విద్యాశాఖ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా విక్రయాలు జరపవద్దని మందలిస్తూ పూర్తిస్థాయిలో వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, స్పందించి ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ :** విద్యా బోధన పేరిట వ్యాపారం చేస్తున్న పలు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారని నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లిలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఏలాంటి ప్ర భుత్వ నిబంధనలు పాటించకుండా పాఠశాలలో బుక్స్, డ్రెస్సెస్, స్టేషనరీ సామాగ్రి అత్యధిక ధరకు విక్రయిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాల విక్రయం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి:

# ఎస్‌పిని కలిసిన ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి ఎస్సై ఎం. కృష్ణ సాగర్ రెడ్డి శుక్రవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు .గొల్లపల్లి ఎస్సైగా కృష్ణ సాగర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు . బాధ్యతలు స్వీకరించిన అనంతరం జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ను కలిసి పూల మొక్కను ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి ఎస్పీ అశోక్ కుమార్‌కు బహుకరించారు.ఎస్పీ అశోక్ కుమార్ గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కి తగు సూచనలు సలహాలు ఇచ్చారు . బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని సలహా ఇచ్చారు .

# జిల్లా అధికారులకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు అందజేత

(మొదటి పేజీ తరువాయి)

విధానాలు ఉండకుండా ప్రభుత్వ రంగంలో పనిచేసే వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగించాలని,కనీస వేతన చట్టం అమలు చేయాలని,అంగన్వాడీలకు, రెండవ ఏఎన్ఎం లకు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ లాంటి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ జులై 9 న అన్ని ప్రజాసంఘాలు, కార్మిక రంగాల వారు దేశవ్యాప్త సార్వాత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, సీఐటీయూ నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, టియుసిఐ నాయకులు జిందం ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని రెంకొని వాగు బ్రిడ్జిలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణం మీదికి వచ్చేదని ఆయా గ్రామాల ప్రజలు తెలియజేస్తున్నారు. కనీసం ఇప్పుడైనా ఈ వంతె నలకు ఉన్న చిన్న చిన్న పనులు పూర్తిచేసి వంతెనలపై నుండి రాకపోకలు ప్రారంభించాలని లేని యెడల రాబోవు వర్షాకాలంలో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, వంతెనలు పూర్తయి అందుబాటులోకి వచ్చిన ప్రారంభానికి నోచుకోక రాబోవు వర్షాకాలంలో మళ్ళీ పాత రోజులు అనుభవిస్తామని,రెండు బ్రిడ్జిలా పనులు పూర్తయ్యాయి కాబట్టి కనీసం ఇప్పుడైనా ఉన్నతాధికారులు,పాలకులు స్పందించి రెంకొనే వాగుపై గల ఈ రెండు బ్రిడ్జిలని తొందర్లోనే ప్రారంభించి మా రవాణా వ్యవస్థబాధలుతీర్చాలనిఆయాగ్రామాలప్రజలుకోరుతున్నారు.

# డివికె పోరాట స్ఫూర్తికి నివాళి

**ప్రజాపక్షం/ఎడపల్లి:**భారత విప్లవ యోధుడు, ఆదర్శ కమ్యూనిస్టు, కార్మిక, విద్యా మానేత, నిజాయితీ పరుడు, నాయకులకు, కార్యకర్తలకు నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత అయిన కామ్రేడ్ దుర్గపుడి వెంకటకృష్ణ మూడవ వర్ధంతి శుక్రవారం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండలంలోని ధర్మశాల వద్ద డివికె. కు అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. డివికె నిజామాబాద్ జిల్లా బోధన్ మండల పరిధిలోని పెంటకుర్తి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తున్న రోజుల్లోనే పేదల బాదలను చూసి చలించి పోయారని, కమ్యూనిస్టు పార్టీలో తొలితరం నాయకుడిగా సుమారు 50సంవత్సరాలు భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం, కార్మికుల హక్కల కోసం అనేక పోరాటాల్లో నిస్వార్థంగా పనిచేశారని కొనియాడారు. రాష్ట్ర స్థాయి కార్యదర్శిగా కూడా ఆయన సేవలందించారని గుర్తు చేశారు. మూడు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో డివికె మరణించడం విప్లవ ఉద్యమానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డివికె చేసిన పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# 500 ఇండ్లలో పీఎం సూర్య ఘర్ యోజన అమలు లక్ష్యం

## పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** ప్రతి మండలంలో 500 ఇండ్లలో పీఎం సూర్య ఘర్ యోజన అమలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం సూర్య ఘర్ యోజన పథకం అమలు సంబంధిత అధికారులతో మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఇండ్ల పై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. 300 యూనిట్ల విద్యుత్తు వాడే వారు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 60 నుంచి 78 వేల వరకు సబ్సిడీ అందిస్తుందని అన్నారు. 2 కిలో వాట్ల వరకు కిలో వాట్ కు 30 వేల రూపాయల చొప్పున సబ్సిడీ ఉంటుందని, తర్వాత అదనపు కిలో వాట కు 18 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, వీటిని మనం సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్న రెండు వారాలలో ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. మన ఇంటి పైన ఏర్పాటు చేసుకున్న సోలార్ విద్యుత్ ప్యానెల్ ఉత్పత్తి చేసిన విద్యుత్ మన అవసరాలకు వాడుకుని మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అమ్మడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ద్వారా ప్రతి నెలా వచ్చే 4 లక్షల బిల్లు ప్రస్తుతం రావడం లేదని, నెలకు 30 నుంచి 40 వేల ఆదాయం కలెక్టరేట్ కు వస్తుందని అన్నారు. ప్రతి మండలంలో 500 ఇండ్లు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేలా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు పుష్పార్చన



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**మండల కేంద్రంలోని దుర్గమాతకు 108కమలాలతో మహిళలు పుష్పర్చన చేశారు. శుక్రవారం ఐవోబి బ్యాంకు ఎదురుగా ఉన్న అమ్మవారికి మొక్కులను సమర్పించుకున్నారు. అందరు ఆరోగ్యంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని ఎలాంటి విపత్తులు జరగకుండా ఉండాలని దుర్గమ్మకు ప్రార్థించారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు ఉన్నారు.

## లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు

### చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న ధరూర్ గ్రామ పంచాయతీ అధికారులు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** ధరూర్ గ్రామంలో దాదాపుగా పది రోజులుగా లీకేజీతో వృధాగా పోతున్న త్రాగునీరు పట్టించుకొని గ్రామ పంచాయతీ అధికారులు. జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న త్రాగునీరుకి సంభందించిన పైప్ లైన్ లీకేజీతో నీరు వృధాగా పోతూ రోడ్డు వెంట దాదాపుగా వంద మీటర్ల పైగా బురదమయంగా కావడంతో రహదారి దారి వెంట వెళ్ళే వహదనదారులు, పాదచారులకు ఇబ్బందిగా మారిందని ఇన్ని రోజులు గడుస్తున్న ధరూర్ గ్రామ పంచాయతీ అధికారులు చూసీచూడనట్టు ఉండడం పై వాహదధారులు, గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ధరూర్ గ్రామ పంచాయతీ అధికారులు స్పం దించి లీకేజీతో నీరువృధా కాకుండా మరమత్తు చూపించాలనిపలువురు అభిప్రాయపడుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు



**ప్రజాపక్షం/రామడుగు:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులదే గెలుపు అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకట్రావుపల్లి శక్తి కేంద్రం ఇంచార్జి బద్దం లక్ష్మారెడ్డి ఆద్వర్యంలో లక్ష్మీ పూర్ గ్రామంలో వికసిత భారత్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ మండల శాఖ అధ్యక్షుడు మోడీ రవీందర్లు హాజరై మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోదీ బిజెపి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో పూర్తిగా విఫలమయ్యిందని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ,అందుకోసం కార్యకర్తలు అహర్నిశలు శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పోచంపల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్ గౌడ్, దైవాల తిరుపతి గౌడ్, మడికంటి శేఖర్, యువ మోర్చా మండల అధికారి ప్రతినిధి వంచ మనోజ్, మల్లయ్య, గోపు అనంతరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## 29న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** మాదిగ అఫిషియల్, అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో అన్ని మాదిగ సంఘాలని కలుపుకుని తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఏడుగురు మాదిగ ఎమ్మెల్యేలకు ఈనెల 29న కరీంనగర్ ఏఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్ అల్గునూర్ లో ఘనంగా సన్మానం చేయనున్నట్లు మాదిగ సంఘాల నాయకులు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సమస్త మాదిగలు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున సన్మాన మహోత్సవానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాదిగ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఆసంపల్లి నాగరాజు, ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర భాద్యులు మామిడిపల్లి బాపయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,



ఈర్ల సురేందర్ మాట్లాడుతూ ఇది గొప్ప నిర్ణయం అని దీనికి అన్ని సంఘాల బాధ్యులు సహకరించాలని కోరారు. మహనీయుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బొంకూరు కైలాసం, అక్కపాక తిరుపతి, కల్లెపల్లి అశోక్, కుక్క శ్రవణ్, బొంకూరి శ్రీధర్, శ్రీనివాస్, నరేందర్, కుక్క అశోక్, బచ్చలి రాజయ్య, తదితరులు హాజరై ప్రసంగించారు.

## కమిటీ ఏర్పాటుతో నాకు సంబంధం లేదు :బిషప్ జిజె ఐజాక్



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** ఈనెల 11న పెద్ద రాతుపల్లిలో జరిగిన పాస్టర్ల కమిటీతో నాకు ఎలాంటి సంబంధం లేదని, బిషప్ జి జె ఐజాక్ స్పష్టం చేశారు. శుక్రవారం జి జె ఐజాక్ మాట్లాడుతూ తాను సుల్తానాబాద్ ఇండియా మిషన్ ఫీల్డ్ ఫౌండర్‌గా ఉంటున్నానని స్పష్టం చేశారు. పెద్దపల్లికి చెందిన పాస్టర్లు రవితోపాటు ఇతర పాస్టర్లు తనను ఈ నెల 11న ఇండియామిషన్ ఫీల్డ్ పౌండర్లో సభ్యత్వం తీసుకుంటామని పెద్ద రాతుపల్లికి రావాలని ఆహ్వానించి, కమిటీ వేయాలని సూచించగా, తాను దానికి సమ్మతించక పోవడంతో నన్ను బయటకి పంపించి, పాస్టర్లు కమిటీ వేసుకున్నారని తెలిపారు. ఆ కమిటీలో తనను చీఫ్ అడ్వైజర్ గా ఎన్నుకున్నట్లు కమిటీ ప్రకటించిన తర్వాత తెలిసిందని, పేర్కొన్నారు. కమిటీ పేర్లను కరీంనగర్ కు పంపించిన అనంతరం పత్రిక ప్రకటన చేశారని జి జే ఐజాక్,తెలిపారు. తనకు తెలియకుండానే మంథని నుండి వచ్చిన కుమార్ అనే పాస్టర్ తో పాటు ఇతర పాస్టర్లను కలుపుకొని రవి వేసిన కమిటీకి నాకు ఎలాంటి సంబంధం లేదని జి జె ఐజాక్ తెలిపారు. ఇలా తనను మభ్యపెట్టి నాకు తెలియకుండానే కమిటీలో తన పేరును చేర్చినటువంటి అట్టి కమిటీని వెంటనే రద్దు పరచాలని జీజే ఐజేక్ కోరారు.

## కొత్తగట్టులో విద్యుత్ అధికారుల పొలంబాట

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని ఆముదాలపల్లి సెక్షన్ కొత్తగట్టు గ్రామంలో విద్యుత్ శాఖ ఆద్వర్యంలో అధికారులు శుక్రవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఈ మేక రమేష్‌బాబు హాజరై మాట్లాడారు. విద్యుత్ సమస్యలు వచ్చినప్పుడు సొంతంగా మరమ్మత్తులు చేయవద్దని రైతులకు సూచించారు. రైతులు ప్రతి ఒక్కరూ అదికారికంగా కనెక్షన్ తీసుకుని విద్యుత్ వినియోగించుకోవాలని తెలిపారు. ఏమైనా లూజ్ లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న, ట్రాన్స్‌ఫార్మర్ గద్దెలు, లైన్లు ప్రమాదకరంఅ ఉంటే తమ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకుంటేనే లాభదాయకమన్నారు. రైతుల సమస్యల పట్ల అధికారులు స్పందించకుంటే ఫ్రీ నెంబర్ 1912 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. టెక్నికల్ డీఈ కె.ఉపేందర్, సెక్షన్ ఏఈ యస్.రఘు, లైన్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు.. విధ్వంస పాలన

### రామగుండం మాజీ ఎమ్మెల్యే చందర్ డిమాండ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండంలో ప్రజా పాలన కాదు, విధ్వంస పాలన కొనసాగుతుందని, ఏ సమయంలో తమ దుకాణాలు కూల్చుతారోనని చిరు వ్యాపారులు భయంతో వణుకుతున్నారని, ఇప్పటివరకు నష్టపోయిన బాధిత దుకాణదారులకు నష్టపరిహారం ఇవ్వాలని, వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం ఆయన గోదావరిఖని చౌరస్తా సమీపాన కూల్చివేతకు గురైన బాధిత దుకాణదారులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయిలయ్యయాదవ్, నారాయణదాసు మారుతి, జెవి.రాజు, కల్వచర్ల కృష్ణవేణి, ఐత శివకుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చె వేణు, తోట వేణు, బొబ్బిలి సతీష్, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న, కోడి రామకృష్ణకుమార్ నాయక్, ఆవునూరి వెంకటేష్, కిరణ్‌జీ, తిమోతి, ఆడెపు శ్రీనివాస్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలలో శుక్రవారం సభలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం మొలంగూర్, అంబాలాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో శుక్రవారం సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిహెచ్‌వో భాస్కర్ మాట్లాడుతూ మహిళలు, బాలింతలు, గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహార పధార్థాలపై అవగాహనకల్పించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమానికి సంబంధించిన సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పిల్లలకు వచ్చే అనారోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాంతులు, విరోచనాలు అయినట్లయితే అందుబాటులో ఆశ కార్యకర్త దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకుని తాగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు పద్మ, అరుణ, జెండర్ స్పెషలిస్ట్ కవిత, హెల్త్ సూపర్‌వైజర్ అనిల్ కుమార్, ఏఎన్ఎం కనకలక్ష్మి , అంగన్‌వాడీ టీచర్, ఆశాలు, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగించిన పోలీసులు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** నిర్మల్ జిల్లాకు చెందిన కె.పుష్పలత అనే మహిళ గతేడాది తన వివో ఫోన్‌ను నగునూర్‌లో పోగొట్టుకున్నారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ధరఖాస్తు ఇవ్వగా రూరల్ పోలీసు సిబ్బంది ఆ ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా పెగడపల్లిలో ఉందని కనుక్కుని, ట్రేస్ చేసి శుక్రవారం రూరల్ సిఐ ఎ.నిరంజన్ రెడ్డి ఫోన్‌ను బాధిత మహిళ పుష్పలతకు అప్పగించారు. ఈ ఫోన్‌ను ట్రేస్ చేయడంలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సిఐ ఎ.నిరంజన్‌రెడ్డి అభినందించారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### జగిత్యాల జిల్లా సెర్ప్ ఎపిడి సునీత



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని తాటిపల్లి, చల్ గల్, అంతర్గం గ్రామాలలో మహిళ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను జగిత్యాల జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత శుక్రవారం రోజున పరిశీలించారు. చలగల్ గ్రామంలో పి.ఎం.ఎఫ్. ఎం.ఇ. ద్వారా ఏర్పాటు చేసిన పిండి గిర్నీ, అల్లం, వెల్లుల్లి, కారం, పసుపు యూనిట్లను, డైరీ యూనిట్ ని, అంతర్గం గ్రామ సభ్యురాలు డిమార్ట్ వద్ద ఏర్పాటు చేసిన టీ, టిఫిన్, బిర్యానీ హోటల్ తదితర యూనిట్లను జగిత్యాల జిల్లా సెర్ప్ ఎపిడీ సందర్శించారు. జగిత్యాల జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలకు సంబందించి జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి పర్యవేక్షణలో మహిళ శక్తి కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చెందెల సెర్ప్ సిబ్బందితో ప్ర ణాళికలు రూపొందించి బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి, గ్రామ సంఘం రుణాలు, ఇతర సబ్సిడీ రుణాల ద్వారా అందించి యూనిట్స్ ఏర్పాటు చేయించి మహిళల ఆర్థికాభివృద్ధికి పాటుపడేలా చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే వి.ఓ.ఏ.ల ద్వారా ఉల్లాస్, టాస్ ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగింది. వారి వెంట నాన్ ఫామ్ డి.పి.యం. వెంకటేశం, మండల ఎపియం వి.గంగాధర్, సీ.సీ.పి. గంగారాం, వి.ఓ.ఏ.లు లౌక్య, విజయ, యూనిట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## అంతర్గాంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు తహసీల్దారు తూము రవీందర్ పటేల్ శుక్రవారం ముగ్గు పోసి నిర్మాణ పనులను ప్రారంభించారు. బాణాల అనూషలక్ష్మ ణ్ ఇంటి నిర్మాణం పనులను ప్రారంభించారు. ఇళ్ల నిర్మాణంలో ఏలాంటి సాయం కావాలన్న తాను అందజేస్తానని తహసీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడీవో బైరి వేణుమాధవ్, పర్యవేక్షణాధికారి ఎం.కరుణాకర్, కార్యదర్శి అంకం రవి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్యగౌడ్, మాజీ సర్పంచి చింతల ప్రసన్న, బానాల బుజ్జి బాబు, నాయకులు అబ్దుల్ మిరాజ్, బాణాల యాదమ్మ, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగుల ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయడానికి బయలుదేరిన గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులను సుల్తానాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు జొన్న కోటి వెంకటేష్, మండల అధ్యక్షుడు ఆసరి రమేష్, అమ్ముల సంపత్, గుడుగుల విద్యాసాగర్, సిరిసిల్ల వికాస్, లను గ్రామపంచాయతీ కరోబార్లను సుల్తానాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

## బండి రమేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**ప్రజాపక్షం/ముత్తారం :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి రమేష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రమేష్ ఆకస్మిక మృతి చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలోని మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బండి శ్రీదేవి భర్త రమేష్ అనారోగ్యంతో హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సదానందం సీతంపేట లో రమేష్ పార్థివదేహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రమేష్ కుటుంబ సభ్యులను ఓదార్చారు.మీ కుటుంబానికి మంత్రి శ్రీధర్ బాబు ఆశీర్వాదాలు ఎప్పటికీ ఉంటాయన్నారు.వారి వెంట సీతంపల్లి మాజీ సర్పంచ్ పులిపాక నాగేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు రమేష్ కు నివాళులర్పించారు.

## ప్రాథమిక ఆరోగ్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా వైద్యాధికారి వెంకటరమణ



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**మహిళలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని ఎలబోతారం గ్రామంలో నిర్వహించిన శుక్రవారం సభకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. చామనపల్లి వైద్యాధికారి డాక్టర్ మనోహర్, టీం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్లినిక్ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం అక్కడకు వచ్చిన మహిళలతో జిల్లా వైద్యాదికారి వెంకటరమణ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా క్లినిక్ను మహిళలలందరూ సద్వినియోగం చేసుకుని అధిక రక్తపోటు, షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ఇస్తున్న మందులను వాడుకోవాలని చెప్పారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో మొక్కను నాటారు. కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధ, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, చామనపల్లి వైధ్యాధికారి డాక్టర్ మనోమర్, సిడిపివో సబిత, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యర్తలు పాల్గొన్నారు.

## నూతన విద్యుత్ డైరెక్టర్లకు 1535 యూనియన్ సన్మానం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ విద్యుత్తు సంస్థల్లో నూతన డైరక్టర్లుగా బాధ్యతలు స్వీకరించిన పి.బాలరాజు(హైడల్), వై.రాజశేఖర్‌రెడ్డి(థర్మల్ అండ్ ప్రాజెక్టు), బి.నాగ్య(కోల్ అండ్ లాజిస్టిక్స్), వీర మహేందర్(ఫైనాన్స్ అండ్ కమర్షియల్)లను శుక్రవా రం హైదరాబాద్‌లోని విద్యుత్తుసౌధలో కలిసి శాలు వాలతో సన్మానం చేసినట్లు రామగుండం పట్టణం బిథ ర్మల్ విద్యుత్తు కేంద్రానికి చెందిన తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్(1535) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ తఖీ, ప్రధాన కార్యదర్శి(జెన్‌కో) గుర్రం కుమా రస్వామిలు తెలిపారు. యూనియన్ సెంట్రల్ కమిటి అధ్యక్షులు ఎం.ఎ.వజీర్, కార్యదర్శి డి.రాధాకృష్ణ, జెన్‌కో విభాగం రాష్ట్ర అధ్యక్షులు పి.రాము, రాష్ట్రంలోని ఇతర విద్యుత్తు స్టేషన్లకు చెందిన రాష్ట్ర నాయకులతో డైరక్టర్లను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియ జేసినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరి ష్కరించే విషయంలో సహకారం అందించాలని డైరక్ట ర్లను కోరినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

## మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్‌ను మాదిగ సంఘం నాయకుడు అంబాల రాజు ఆద్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిధిగా హాజరైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందంల చేతుల మీదుగా ఆవిష్కరించారు. మాదిగ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగ సంఘం నాయకులు ఆకనపల్లి భద్రయ్య, పాతకాల ప్రవీణ్, లింగంపల్లి అన్వేష్, మోరె ప్రశాంత్, ఇమ్మడి రాజు, రాచపల్లి రాజ్‌కుమార్, సప్పి రజనీకార్, మారపల్లి సుదర్శన్ తదితరులున్నారు.

## శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో హుస్నాబాద్‌కు చెందిన హనుమాన్ చాలీసా మహిళా భక్తబృందంచే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. సుమారు 100 మంది మహిళలు గత యేడాది నుంచి ప్రతి వారం ఏదో ఒక దేవాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఐదు సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేసి అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాడిశెట్టి హేమలత, మాధవి, స్వరూపారాణి, రజిని, శ్రీదేవి, లావణ్య, రాధ, తిరుమల, వనజ, కవిత తదితరులున్నారు.

## జమ్మికుంట 'కస్తూర్బా గాంధీ'లో వైద్యశిబిరం




**ప్రజాపక్షం/జమ్మికుంట:**వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్‌లోని కేశవపూర్‌లో గల కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ సంధ్యారాణి ఆద్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. దగ్గు,జలుబు వంటి ఆరోగ్య సమస్యలున్న 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్తహీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సీజనర్ వ్యాధుల వ్యాప్తితో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మంచి పోషక పధార్థాలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సమస్యలుంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్‌వైజర్ అరుణ, విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్‌ఎంలు సరళ, రమాదేవి, ఆశా కార్యకర్త స్వప్న, ఉపాధ్యాయులున్నారు.



## మంచిర్యాలలో బిసి చైతన్య సదస్సు

**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** బిసిల న్యాయమైన డిమాండ్ల సాధనతో పాటు బిసిలంతా ఐక్యంగా ఉండటం కోసం ఈ నెల 29వ తేదీ ఆదివారం మంచిర్యాలలో బిసి చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు బిసి సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం మంచిర్యాలలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బిసి నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ బిసిలకు 42 శాతం విద్యా ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సాధించుకునే దిశలో తెలంగాణ బిసిలు ఉద్యమిస్తున్నారని తెలిపారు. ఆదివారం స్థానిక రాముని చెరువు పక్కనగల చార్వాక ట్రస్టు హాలులో ఉదయం పది గంటలకు బిసి చైతన్య సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యవక్తగా రిటైర్డు ఐఎఎస్ అధికారి బిసి ఇంటలెక్చువల్ ఫోర్ ఛైర్మన్ చిరంజీవులు హారవుతున్నారని కావున ఈ సదస్సుకు ఇంటలెక్చువల్ ఫోరం కోర్ కమిటి సభ్యులు వేణుకుమార్, దాసోజు లలిత, ప్రొఫెసర్ కె.వీరస్వామి, డాక్టర్ నీల కంఠేశ్వర్‌గౌడ్, బిసి ఉద్యమ సంఘాల నాయుకలు పాల్గోన్నారు. ఈ సమావేశంలో బిసి రాజ్యసమితి జిల్లా కార్యదర్శి వేముల అశోక్, సామాజిక వేదిక కన్వీనర్ రంగు రాజేశం, కట్టా ప్రకాష్, మహ్మద్ పాషా, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకుడు జైపాల్ సింగ్, కొండపాక ప్రభాకర్ పాల్గొన్నారు.

## జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు బహిరంగలేఖ



**ప్రజాపక్షం/మంచిర్యాల:** దేశంలో, రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా న్యాయమైన డిమాండ్ల కోసం బిసిలంతా ఉద్యమిస్తున్న ఏ ప్రభుత్వ తమ డిమాండ్లను పరిష్కరింలేదని కాబట్టి తమ డిమాండ్ల సాధనకు బిసి కమీషన్ ఛైర్మన్ హంసరాజ్ గంగారమహిర్‌కు బహిరంగలేఖను పంపుతున్నట్లు జాతీయ బిసి హక్కుల పోరాట సమితి నాయకులు తెలిపారు. శుక్రవారం మంచిర్యాలలో బిసిల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్లతో కూడిన వినపతిపత్రంను జాతీయ బిసి కమీషన్ ఛైర్మన్‌కు పంపించారు. ఈ సందర్భంగా వారు తమ డిమాండ్లైన కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయుట, రెండు లక్షల కోట్లతో బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం లాగే బిసిల సామాజిక రక్షణ భద్రతకై బిసి ఆక్టు ఏర్పాటు చేయాలని, 50 శాతం సిలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని, ఇడబ్ల్యుఎస్ రిజర్వేజన్ రద్దు చేయాలని ఇంకా పలు డిమాండ్లను ఆ వినతిపత్రంలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు తుల మధుసూధన్, కర్రె లచ్చన్న, గజ్జెల్లి వెంకన్న, శాఖపురి భీంసేన్ కీర్తి బిక్షపతి, అంకం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదల..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల్లో 98.31 శాతం ఉత్తీర్ణత శాతంలో రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచిందని జిల్లా విద్యా శాఖ అధికారి పి.రామారావ్,సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు గురువారం ఈ ఫలితాలను విడుదల చేశారు.పరీక్ష వివరాలు నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, సోమవారపేటలో ఈ నెల 3వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగిన ఈ పరీక్షలకు జిల్లా నుండి మొత్తం 296 మంది వి ద్యార్థులు హాజరు కాగా,వారిలో 291 మంది ఉత్తీర్ణులయ్యారు.180 మంది మంది బాలురు పరీక్ష రాయ గా,175 మంది (97.22శాతం) ఉత్తీర్ణులయ్యారు,116 మంది బాలికలు పరీక్ష రాయగా,అందరూ (100శాతం) ఉత్తీర్ణులయ్యారు.బాలికలు బాలుర కంటే మెరుగైన ఫలితాలు సాధించారు.పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని లేదా తమ మార్కులతో సంతృప్తి చెందని,విద్యార్థులకు రికౌంటింగ్,రీవాల్యుయేషన్ చేసుకునే అవకాశం కల్పించారు.

## నానో యూరియాతో రైతులకు బహుళ ప్రయోజనం

### మండల వ్యవసాయాధికారి రామకృష్ణ




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** నానో యూరియాతో రైతులకు బహుల ప్రయోజనాలు ఉంటాయని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ పరిధిలోని పలు ఎరువులు, విత్తన దుకాణాలను తనిఖీ చేసి డీలర్లకు, రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా నానో యూరియా వినియోగం ఆవశ్యకతపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎఓ మాట్లాడుతూ నానో యూరియా పిచికారి చేస్తే నేరుగా మొక్కలకు చేరి భూమి యొక్క సారం పెరుగుతుందని అన్నారు. దీంతో రైతులకు పెట్టుబడి తగ్గుతుందన్నారు. నానో యూరియా పురుగు మందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని పిచికారి చేయడం వల్ల మొక్కలకు కావల్సిన పోషకాలు నేరుగా అందుతాయని అన్నారు. ప్రస్తుతం ప్రస్తుతం మార్కెట్‌లో ఒక బస్తా యూరియా ధర రూ. 266.50 ఉండగా అర లీటర్ (రూ. 225), ద్రవ రూపంలో ఉన్న బాటిల్ ధర కేవలం రూ. 225 ఉందన్నారు. నానో యూరియా వాడడం వల్ల వాతావరణ విషపూరితం కాదని, సాధారణ యూరియాతో పోలిస్తే గాలీ, నీరు, నేల కాలుష్యం ఉండదని అన్నారు. మొదట పిచికారి 20 నుంచి 25 రోజుల తరువాత, రెండో పిచికారి 30 నుంచి 35 రోజులకు ఒకసారి మందు పిచికారి చేయాలని అన్నారు. నానో యూరియా వాడడం వల్ల రైతులకు దిగుబడి ఒక్కవ రావడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. సాగు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో గ్రోమోర్..



**ప్రజాపక్షం/ముధోల్ :** నియోజకవర్గ కేంద్ర ముధోల్ రైతులకు గ్రోమోర్ అందుబాటులో ఉండి వ్యవసాయ సేవలందించనుందని ఏరియా మేనేజర్ వీరస్వామి అన్నారు.గ్రోమోర్ కేంద్ర ప్రారంభ సందర్భంగా మాట్లాడుతూ..మన గ్రోమోర్ కేంద్రంలో రైతులకు పంటల్లో ఎప్పటికప్పుడు సలహాలు సూచనలను అందజేయడం జరుగుతుందన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల్లో అమ్మకాలు సాంకేతిక సహాయాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.పంటలలో సాగుపై వివరాలు అవగాహన కార్యక్రమాలను మన గ్రోమార్ ద్వారా రైతులకు తెలియజేస్తామన్నారు.అదేవిధంగా మన గ్రోమోర్ లో రైతులకు ప్రమాద బీమా రూ.100 చెల్లిస్తే 2 లక్షల రూపాయలు లభిస్తాయని వెల్లడించారు.రైతుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు,విత్తనాలు,పురుగుల మందులను అందజేస్తామన్నారు.మన గ్రోమోర్ కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులను సాధించాలని కోరారు.అనంతరం మన గ్రోమోర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రాను నిర్వహించి గెలుపోందిన రైతులకు బహుమతులను ప్రధానం చేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ న్యూ స్టోర్ ఆపరేషన్ తాటివార్ గోపి కృష్ణ,రిటైలర్ ఎడిట్ కంట్రోలర్ నరేందర్,క్రయిజన్ ఎంఓ అరుణ్ కుమార్,స్టోర్ మేనేజర్ యోగేష్ మన గ్రోమోర్ సిబ్బంది యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ ప్రయోజనాలు..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ సర్కిల్ పరిధిలోని వినియోగదారులకు నాన్యమైన,నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంతో ప్రతామ్నాయ లైన్ (ఇంటర్ లింక్ లైన్) వ్యవస్థను ఏర్పాటు చేశామని నిర్మల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ సాలియా నాయక్ తెలిపారు.ఈ ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ వల్ల విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.సర్కిల్ పరిధిలోని మొత్తం 90 33/11 కేవీ సబ్ స్టేషన్లలో,ఇప్పటికే 04 33 కేవీ లైన్లలో ఇంటర్ లింకింగ్ వ్యవస్థను పూర్తి చేసినట్లు శ్రీ సాలియా నాయక్ వెల్లడించారు.ఇంకా 13 33/కేవీ సబ్ స్టేషన్లలో పనులు చురుకుగా కొనసాగుతున్నాయని,దీని కోసం తగిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ఆయన వివరించారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో గానీ,మెయింటెనెన్స్ పనుల సమయంలో గానీ,లేదా ఇతర కారణాల వల్ల గానీ ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్‌లో విద్యుత్ విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు/నిలుపవలసిన సమయంలో,33కేవీ ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ ద్వారా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాను సులువుగా అందించవచ్చు.ఈ వ్యవస్థ ఒక 33/11 కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక,33/11కేవీ సబ్ స్టేషన్ నుండి అలాగే ఒక,33/11 కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక,132/33 కేవీ సబ్ స్టేషన్‌కు,ఇదే విధంగా ఒక 33కేవీ లైన్ నుండి మరొక 33కేవీ లైన్‌కు మధ్య అనుసంధానంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు.దీనివల్ల విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయటం సాధ్యమవుతుందని ఎస్ఈ పేర్కొన్నారు.అంతేకాకుండా,11కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ల వ్యవస్థపై కూడా దృష్టి సారించామని,అవసరమైన లైన్ల ఏర్పాటుఉ సంబంధించిన కార్యాచరణను చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.వినియోగదారులు మెరుగైన,నాణ్యమైన,నిరంతర విద్యుత్ సరఫరా అందించే దిశగా విద్యుత్ సరఫరా అందించే దిశగా విద్యుత్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని,ఈ సందర్భంగా శ్రీప సాలియా నాయక్ స్పష్టం చేశారు.

## ఐటిడిఎ పిఒకు వినతీ పత్రం అందజేసిన నాయకులు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** నాయక్ పోడ్ ముధోల్ తాలుకా రాష్ట్ర నాయకులు,మాజీ సర్పంచ్ సంగెం నరసయ్య ఉట్నూర్ ఐటిడిఎ పిఓపి వినతి పత్రం అందజేస్తూ అదిలాబాద్ జిల్లా నాయక్పోడ్ సంగం అదేవిధంగా నిర్మల్ జిల్లానాయక్పోడ్ సంగం సభ్యులం ఇప్పటికే మా పిల్లలు విద్యకు చాలా దూరమై కూలీలుగా మారి మద్యానికి బానిసలుగా కుటుంబాలకు దూరమవుతున్నారు.ఈ విషయాన్ని అధికారులు గుర్తించాలని మా యొ క్క ఆవేదనను వినిపించుకోవాలని ప్రత్యేక ధన్యవాదములు మేము మా జనాభా ప్రకారం సర్వే జరిపించాలని ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరుగుతుంది.పిఓ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి ఎస్టీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క లెటర్ ను ఎస్టీ కమిషనర్ ఫార్వర్డ్ చేయడం జరిగింది.ఉట్నూర్ మండల అధ్యక్షుడు అమృత్ నాయకులు గంగాధర్ లక్ష్మ ణ్ నరేష్ పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

### ఎంపిడిఒ కోట ప్రసాద్



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** వాతావరణ సమతుల్యత, మానవాలి మనుగడకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కాగజ్‌నగర్ ఎంపిడిఒ కోట ప్రసాద్ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండల పరిధిలోని పర్దాన్ గూడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి ఐదు మొక్కలు పంపిణి చేసి పలు చోట్ల మొక్కలు నాటారు. మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. అనంతరం గ్రామంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో దోమల నివారణకు చేపట్టవలసిన చర్యలు గుర్తించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ చంద్రశేఖర్, కార్యదర్శి సలీం, అంగన్వాడీ కార్యకర్త చిన్నారి, ఫీల్డ్ అసిస్టెంట్ పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.
సమస్యలుంటే నేరుగా సమాచారం ఇవ్వండి

## సమస్యలుంటే నేరుగా సమాచారం ఇవ్వండి

### ప్రజలకు మున్సిపల్ కమిషనర్ విన్నపం



**ప్రజాపక్షం / చెన్నూరు :** ప్రజలు తమ ప్రాంతాల్లో ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే వార్డు ఆఫీసర్‌కు లేదా మున్సిపల్ కార్యాలయానికి నేరుగా సమాచారం అందించాలని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ వార్డులో నీటి సమస్య ఉన్నట్టు ముందుగా సమాచారం ఇవ్వకుండా, కొందరు రాజకీయ లబ్ధి కోసం మహిళలను మభ్యపెట్టి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనకు పాల్పడడం సమంజసం కాదని అన్నారు. 11వ వార్డుకు చెందిన కొందరు వ్యక్తులు మున్సిపాలిటీ అధీనంలో ఉన్న బోరు పైపులను సమాచారం లేకుండానే తొలగించడం వల్లే నీటి సమస్య తలెత్తిందని తెలిపారు. పైపులు తొలగించిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్య అయినా ముందుగా తెలియజేస్తే తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెన్నూరు పట్టణ ప్రజలు సహకరించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ విన్నవించారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్‌గా బాపురావు..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని కాండ్లీ గ్రామానికి చెంఇన ఈశ్వర్ బాపూరా వు నేసనల్ హ్యూమన్ రైట్స్ లోకేశ్వరం చైర్మన్‌గా మొహమ్మద్ యాసీన్ నేషనల్ చైర్మన్ మడ్డిపడిగా శ్రీనివాస్ రెడ్డి స్టేట్ చైర్మన్ లు ఈ శ్వర్ బాపురావుకు నియమించడం జరిగిందని అలాగే వైస్ చైర్మన్ గా మోడం అమ్మవ్వ ను ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు.

# నిర్మల్ నుండి రామేశ్వరం వెళ్లిన ఆర్‌టిసి బస్సు

డి.ఎమ్.పండరి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ నుండి అరుణాచలం,రామేశ్వరం బస్సు ఈ రోజు బయటుదేరింది.ఈ బస్సు కానిపాకం,అరుణాచలం,ప లని, పాతాళ శెంబు,రామేశ్వరం,ధనుష్కోడి వెళ్లి తిరిగి నిర్మల్ కు జులై 2వ తేదీన వస్తుందని తీర్థయాత్రలకు బస్సులు నడుపుతున్నట్లు తెలుపగానే ప్రయాణికులు 2 రోజుల్లోనే టికెట్లు బుక్ చేసుకున్నారని డిపో మేనేజర్ కే.పండరి తెలిపారు.మళ్ళీ అరుణాచలం,రామేశ్వరం బస్సు జులై నెలలో ఉంటుందని ఆయన తెలిపారు.జులై చివరి వారములో ప్రయా ంగ్ రాజ్,వారణాసి,అయోధ్య,భద్రాచలం,అన్నవరం,సమ్మక్క,సారలక్కలకు కూడా బస్సు పెడుతున్నట్లు డిపోమేనేజర్ తెలిపారు.నిర్మల్ నుండి ఏ పుణ్యక్షేత్రలకయినా బస్సులు ఇస్తామని ఆర్టీసీ ని అదరించి ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని ఆయన కోరారు.మీరు ఎక్కడికెళ్లాలన్న 9959226003,8328021517 ఫోన్ లో సంప్రదించాలని ఆయన కోరారు.

# పదవ తరగతి సప్లమెంటరీ ఫలితాలు విడుదల

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలోని పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయని జిల్లా నుంచి 818 మంది హాజరు కాగా 680 మంది ఉత్తీర్ణులైనట్లు డీఈఓ అశోక్ తెలిపారు. ఉత్తీర్ణత శాతం 83.44 గా ఉందని తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ తీసుకుని వారి పరీక్ష ఫలితాలను సంబంధించి వెబ్‌సైట్‌లలో చూసుకోవాలని తెలిపారు. రీ కౌంటింగ్, ఆన్సర్ స్క్రిప్ట్ కోసం రూ.500 రుసుముతో రీ వెరిఫికేషన్ కంసిప్లి ఫొటో కాపీ ఆన్సర్ స్క్రిప్ట్ కోసం వెయ్యి రూపాయలు ఈ ఫీజును ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించవచ్చని మాన్యువల్ చలాన్స్ స్వీకరించబడవని తెలిపారు. ఫీజు చెల్లించుటకు జూన్ 27 నుంచి జూలై 27 వరకు అవకాశముంటుందని తెలిపారు.

# 30న బోధన్‌లో జగన్నాథ రథయాత్ర



**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలో ఈ నెల 30న నిర్వహించే జగన్నాథ రథయాత్రను విజయవంతం చేయాలని ఇస్కాన్ ప్రతినిధులు అశోక్ ఆత్మ సీతారాయి దాస్, రత్నమై రాధిక దేవిదాస్ లు కోరారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఇస్కాన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూరి జగన్నాథ రథోత్సవాలను పురస్కరించుకొని బోధన్ పట్టణంలో జగన్నాథ రథయాత్ర ను 30వ తేదిన నిర్వహించడం జరుగుతుందని జగన్నాథ రథయాత్రను బోధన్ పట్టణ శివారు ప్రాంతంలోని ఆచన్‌పల్లి ప్రాంతంలో గల అలివేలు మంగమ్మ ఆలయం నుంచి ప్రారంభించి శక్కర్ నగర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ మీదుగా శివాలయం కమాన్ వరకు చేరుకొని తిరిగి అంబేద్కర్ చౌరస్తా టీటీడీ కళ్యాణ మండపం వరకు రథయాత్ర కొనసాగుతుందని వివరించారు. ఈ రథయాత్రలో సుమారు పట్టణ, మండలంలోని పదివేల మంది భక్తులు రానున్నారని తెలిపారు. జగన్నాథున్ని రథయాత్ర అత్యంత శోభాయామానంగా కొనసాగుతుందని, ఈ రథయాత్రకు ప్రతి ఒక్కరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. రథయాత్ర అనంతరం టీటీడీ కళ్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బోధన్ శాసన సభ్యులు, మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, శ్రీమాన్ వైష్ణవాంఘ్రి ఏవక్ దాస్ లు, ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు కేశవ కరుణా నిధి దాస్, యాదవ్ పతి గోవింద దాస్, నర్సింలు ప్రభుజీ, తిమ్మన్న ప్రభుజీ, శివరాం ప్రభుజీ, గంగస్వామి ప్రభుజీ తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి సన్మానం



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మండలంలోని హరిపూర్ (పల్లె) గ్రామానికి చెందిన సంజీవ్ పార్దెమ్‌ను ఇటీవలే నవనాథపురం ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆయన నివాసంలో చేపూర్, పల్లె గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, రామ్‌సన్, ఓబిసి మండల అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ కటికె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రెండు గ్రామ శాఖల అధ్యక్షులు మాట్లాడుతూ ఇకముందు ఎన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూత్‌పల్లి భాస్కర్, కొంపెల్లి సుధాకర్, అంకమల్ల శంకర్, రాగం నరేష్, పూజారి శ్రీనివాస్, కొంపెల్లి భూమేష్, వివేక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం..

ఇఒఅన్వర్ అలీఖాన్



**ప్రజాపక్షం/ముధోల్ :** మొక్కులు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని ముధోల్ గ్రామ పంచాయతీ ఈఓ అన్వర్ అలీఖాన్ పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలోని పలు కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవకోటికి మొక్కలే ప్రాణాధారమని తెలిపారు.పచ్చని మొక్కలు ఉండడం వల్ల పర్యావరణ సమతుల్యతో అతివృష్టి,అనావృష్టి ఏర్పడదని పేర్కొన్నారు. పచ్చని వాతావరణంలో వర్షాలు సమృద్ధిగా కురిసి జీవకోటికి ఎలవేళలా నీరందుతుందని వెల్లడించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం అందించే మూలాలుగా నిలవాలని సూచించారు.అదే విధంగా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా మొక్కలు నాటాలని కోరారు.అంతే కాకుండా వ్యాపారస్తులు,ప్రజలు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వ్యర్థాల వాడకం నిషేధించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది.గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి

డెరెక్టర్ కె. వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్‌తో కలిసి ఉపరితల గని పని ప్రదేశాలను ఆయన పరిశీలించారు. 2025, 26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులకు, సిబ్బందికి వెంకటేశ్వర్లు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఉపరితల గని ప్లాన్‌ను పరిశీలించి అధికారులతో చర్చించారు. అనంతరం ఉపరితల గని క్వారీలోకి వెళ్లి కోల్ బెంచ్‌లు, అన్‌లోడింగ్ ప్రదేశాలను పరిశీలించి, ఉత్పత్తి పెంపుదలకు అవసరమైన సూచనలు చేశారు.

ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడంలో ముందుండాలని ఆయన కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, క్వారీలో నీరు నిలవకుండా పంపుల ద్వారా ఎప్పటికప్పుడు పైకి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జిఎం ఎన్. సత్యనారాయణ, ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. వెంకటేశ్వర రెడ్డి, మేనేజర్ ఐ. శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, క్వాలిటీ ఇన్‌ఛార్జ్ కె. వెంకటేశ్వర్ రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్, సర్వే అధికారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే నా ధ్యేయం..

ఎమ్మెల్యే రామరావ్ పటేల్



**ప్రజాపక్షం/బైంసా :** పేద ప్రజలకు సంక్షేమ పథకాలు త్వరితగతిన అందించడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.శుక్రవారం బైంసా పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో బైంసా పట్టణ మండలలానికి చెందిన 159 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వాల హాయంలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్,చెక్కులు రావాలంటే సంవత్సరాల తరబడి సమయం

# ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వినతిపత్రం..

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లను అర్హులైనా తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల పాత ఎల్లాపూర్ పంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీ వాసులు ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.అనంతరం వడ్డెర కాలనీ ప్రజలు ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ఎంపీడీవో,తహసీల్దార్ లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంసిపిఐయు నిర్మల్ జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్,సహాయ కార్యదర్శి భూక్యా సురేందర్‌లు,కాలనీ ప్రజలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయని అన్నారు.అనర్హుల పేర్లను జాబితాలో నుంచి వెంటనే తొలగించి అనర్హులకు ఇళ్లు సెలెక్ట్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే అందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో వడ్డెర కాలనీ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌జియుకెటిలో స్పోర్ట్,ఎస్‌సిసి కోటా ధ్రువపత్రాల పరిశీలన

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్(ఆర్జీయూకేటీ) బాసరలో మహబూబ్‌నగర్ కేంద్రానికి చెందిన స్పోర్ట్స్,ఎన్‌సిసి కోటా ఆధారిత విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ.గోవర్ధన్,ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఈ.మురళీదర్శన్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ..''ఎన్‌సిసి కోటాలో విద్యార్థులు సమర్పించిన క్యాంప సర్టిఫికెట్‌లు,బిఅండ్ సి సర్టిఫికెట్ లు పూర్తిగా పరిశీలించబడ్డాయి.స్పోర్ట్స్ కోటా కోసం 31 క్రీడల జాబితాలో లభించే ఆటల ఆధారంగా రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పొందిన ప్రమాణపత్రాలను ఖచ్చితంగా ధ్రువీకరించారు.క్రీడా సంఘాల గుర్తింపు,పోటీల స్థాయి,తేదీ,అర్హత ప్రమాణాలను బట్టి జాగ్రత్తగా తనిఖీ చేయబడింది.ఈ కార్యక్రమంలో ధ్రువపత్రాల పరిశీలనను కన్వీనర్ డా.చంద్రశేఖర్ సమన్వయంతో,కోకన్వీనర్లు డా.దేవరాజు,డా.విట్టల్,డా.భవ్‌సింగ్,డా.రాకేష్ రెడ్డి నిర్వహించారు.ఎన్‌సిసి ఇన్‌ఛార్జి దస్తగిరి,స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి పీడీ శ్యాంబాబు,సహాయకులు కిషన్,ఉదయ్,అశోక్ తదితరులు పాల్గొని సమర్థవంతంగా నిర్వహణలో సహకరించారు.

# సిఐటియు నాయకుల ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం / తాండూర్ :** గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలపై శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కమిషనరేట్ ధర్నా కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు తాండూర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. శుక్రవారం వేకువజామున సిఐటియు నాయకులను అరెస్ట్ చేసి తాండూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించేందుకు తాము చేపట్టిన ఆందోళనను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.అరెస్ట్ అయిన వారిలో సోమ మొగిలి, వేల్పుల శంకర్, బొల్లం రాజేశం ఉన్నారు.

# ఈత చెట్ల పెంపకంతో స్వచ్ఛమైన కల్లు

మల్లారెడ్డి, నిజామాబాద్ సూపరింటెండెంట్



**ప్రజాపక్షం/కోటగిరి:** తెలంగాణ వచ్చిన తరువాత ఈత చెట్ల పెంపకంతో ప్రజలకు స్వచ్ఛమైన కల్లు లభిస్తుందని ఎక్సైజ్ శాఖ నిజామాబాద్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో గీత పరిశ్రమ సహకార సంఘం 2020లో హరి తహారంలో భాగంగా పెంచుతున్న ఈత చెట్ల పెంపకాన్ని మల్లారెడ్డి పరిశీలించారు. చెట్ల నుంచి గీత కార్మికుల కుటుంబాలు చెట్లు గీస్తూ కల్లు తీయడం పరిశీలించి మల్లారెడ్డి మాట్లాడారు. ఈత చెట్ల పెంపకంతో నిజామాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన కల్లు లభిస్తుందన్నారు. అనంతరం రాంపూర్ రోడ్డు కోటి వరాల కింద ఐదు ఎకరాల భూమిలో గీత కార్మికులు సుమారు ఐదు వేల చెట్లు పెంచగా ఈ ఈత వనాన్ని పరిశీలించామన్నారు. ఈత వనాన్ని గీత కార్మికులు పెంచి ముందు ముందు ప్రజలకు స్వచ్ఛమైన కల్లు ఇవ్వాలని మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ బోధన్ సిఐ భాస్కర్ రావు, ఎస్ఐ జమీల్, డీటీఎఫ్ ఎస్ఐ విలాస్ కుమార్, ఎక్సైజ్ సిబ్బంది సుదర్శన్ శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీవిద్య, సుమలత, మహేష్, కోటగిరి టిసిఎస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆర్ అరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్, సంఘం నాయకులు శ్రీధర్ గౌడ్, గంగ ప్రసాద్ గౌడ్, గీత కార్మికులు ఎం.శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్ గౌడ్, ఎం.సాయిబాబా గౌడ్, కృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం వస్తే సర్పంచ్‌గా పోటీ చేస్తా :రవికిరణ్

**ప్రజాపక్షం/ముధోల్ :** ప్రభుత్వం నిర్దేశించిన రిజర్వేషన్ అనుకూలిస్తే రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనీ నిర్ణయించుకోవడం జరిగింది.మండలంలోని తరోడ గ్రామ తాజా మాజీ సర్పంచుగా తన సతీమణి శ్వేతా గ్రామంలో ఎన్నో సేవలు అందించిందని ఆమెతో కలిసి గత 5 సంవత్సరాలలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.లక్షల బిల్లులు పెండింగ్ లో ఉన్న ప్రజా సేవ చేయాలనే ఉదేశ్యంతో మళ్ళీ ఎన్నికల బరిలో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.పదవి ఉన్నా లేకపోయినా ప్రజల్లో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకోడమే కాకుండా గ్రామభివృద్ధికి పాటుపడ్తున్నాం.ప్రజలు ఆశీర్వదిస్తే సర్పంచ్ గా గెలిచి ప్రజలకు ఏ కష్టం రాకుండా 24 గంటలు ప్రజా సేవలో ఉండడమే కాకుండ గ్రామన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కొరకు ముందు ఉంటాను. ప్రజలు సైతం గత నాయకులు,తాము గ్రామాభివృద్ధి ప్రజలకు అందించిన సేవలను బేరీజు చేసుకుని తమ నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు.

## డ్రై డే-ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని ప్రతి గ్రామంలో ప్రలతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలని ఎంపిడివో గంగుల సంతోష్ కుమార్ తెలిపారు.శుక్రవారం నాడు ఆయన మండలంలోని ముచ్కుర్ గ్రామంలో ఇంటిటికి తిరుగుతు డ్రైడేఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు.ఇండ్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలను తోలగిస్తు బ్లిచింగ్ పౌడర్ చల్లించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,వివోఏలు,గ్రామ పంచాయతి సిబ్బంది తదితరలు పాల్గోన్నారు.

# ఆసిఫాబాద్ నుండి కాగజ్ నగర్‌కు సర్వీస్ ప్రారంభం




**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ ఆర్టీసీ డిపో నుంచి ఆసిఫా బాద్, కాగజ్ నగర్ లకు ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ప్రారంభించడం జరిగిందని ఆర్టీసీ డిపో మేనేజర్ విశ్వనాథ్ తెలిపారు. ఆర్‌టీసీ ఎక్స్ ప్రెస్ సర్వీస్ బోధన్ నుంచి ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌కు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సర్వీసులు వయా నిజామాబాద్, జగిత్యాల్, ధర్మపురి, మంచిర్యాల్ మీదుగా ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌కు ప్రజల సౌకర్యార్థం ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ సర్వీస్ ప్రతిరోజు మధ్యాహ్నం ఒక గంట 15నిమిషాలకు(1ః15)లకు బోధన్ నుంచి ఆసిఫాబాద్, రెండు గంటలకు 30 నిమిషాలకు(2ః30)లకు బోధన్ నుంచి కాగజ్ నగర్‌కు ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ బస్సు బయలు దేరుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని బోధన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం

29న నిజామాబాద్‌కు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఈ నెల 29న నిజామాబాద్‌లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి ఎడపల్లి మండల ప్రజలు, రైతులు, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఇచ్చిన హామీ (బాండ్ ప్రకారం) మేరకు నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. ఎంపీ అరవింద్ కృషి వల్ల ఇతర రాష్ట్రాల్లో నెలకొల్పాల్సిన పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. ఈ బోర్డు ఏర్పాటుతో జిల్లాలోని పసుపు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, పసుపు పంటకు మరింత మద్దతు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అమిత్ షా చేతుల మీదుగా జరగనున్న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం చారిత్రాత్మకమైనదని, రైతుల చిరకాల కోరిక నెరవేరిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలపాలని ఆయన ఎడపల్లి మండల ప్రజలను, ముఖ్యంగా రైతులను కోరారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, బిజెపి పార్టీ బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కూరేళ్ల శ్రీధర్, మల్లెపూల శ్రీనివాస్, సూర కిరణ్, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఖాళీ

ఎంపి ధర్మపురి అరవింద్

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మోఢీ పదకోండు సంవత్సరాల సుపరిపాలన వికసిత్ భారత్ కు ఆకర్షితులై బిజెపి పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరుగుతున్నాయని పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు.శుక్రవారం బాల్కోండలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశానికి ఆయన హజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతు ప్రపంచ దేశాలకు భారతదేశం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.దేశ ప్రజల సంక్షేమానికి బిజెపి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.దీనికి ఆకర్షితులై నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్,మాజీ ఎంపిపి లావణ్య లింబా గౌడ్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇంచార్జీ మల్లికార్జున్ రెడ్డి సారథ్యంలో బిజెపి పార్టీలో చేరారని అన్నారు.బాల్కోండ నియోజకవర్గ పసుపు రైతుల చిరకాల కోరిక అయిన పసుపు బోర్డు ప్రధాన కార్యలయ ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు,కార్యకర్తలు తరలిరావాలని ఎంపి అరవింద్ కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్ కార్యకర్తలు తదితరలు పాల్గోన్నారు.

## బస్తీ దవాఖానల్లో నూతన వైద్యుల నియామకం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా వైద్యారోగ్య శాఖలోని బస్తీ దవాఖానల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించినట్లు జిల్లా వైద్యారోగ్యాధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తెలిపారు. గతంలో జరిగిన నియామకాల్లో నాగారం, ఖానాపూర్ బస్తీ దవాఖానలలో ఇద్దరు రాజీనామా చేయగా ఇంకోకటి బోధన్‌లో నూతనంగా మంజూరైనదని, కాగా మొత్తం మూడు వైద్యాధికారుల పోస్టులకు ముగ్గరిని ఎంబిబిఎస్ అర్హత గల వారిని నియమించినట్లు తెలిపారు. వీరిలో డాక్టర్ రేణి మనీష్ కుమార్ (ఖానాపూర్), డాక్టర్ టిఆర్ శ్రావణలక్ష్మి (బోధన్), మహ్మద్ షాదాబ్ (నాగారం) బస్తీ దవాఖానలో పని చేసేలా నియామక పత్రాలు అందజేసినట్లు వైద్యాధికారిని తెలిపారు.

## జిల్లా హోంగార్డ్స్ విభాగానికి మల్టీ ఉలెన్ జాకెట్స్ ప్రదానం

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** పోలీసులుగా విధి నిర్వహణ ఎంత అవసరమో, ఆరోగ్య పరిరక్షణ అంతా అవసరమని నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయిచైతన్య అన్నారు. శుక్రవారం కమిషనర్ కార్యాలయంలో వర్సాకాలం, చలికాలంలో విధుల నిర్వహణ కష్టం అవుతున్న సందర్భంగా ముందు జాగ్రత్తలో భాగంగా నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయిచైతన్య నిజామాబాద్‌లోని 369 మంది హోంగార్డ్స్‌కు మల్టీ పర్పస్ వులెన్ జాకెట్స్ ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం, చలికాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ వులెన్ జాకెట్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని విధి నిర్వహణలో కూడా క్యారీ చేసి అవసర నిమిత్తం ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా హోంగార్డ్స్ విభాగం ఇన్‌చార్జి రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సతీష్, వెల్ఫేర్ విభాగం రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ తిరుపతి తదితరులు ఉన్నారు.

## మొక్కలు పర్యావరణానికి మేలు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** మొక్కలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘ చైర్మెన్ నర్సింహారెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం మొక్కలు నాటారు. ప్రజలు తమ వంతు భాధ్యతగా మొక్కలు నాటి ప్రకృతి, వన సంపదను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ శ్రీనివాస్, సీఈఓ సంఘమేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

